

# చీకటి

## చంద్ర

వీధిలోంచి నేనుంటున్న మేడ దగ్గర కొచ్చేను.

సిగరెట్టు....

దె అర్ గుడ్ టు ది లాస్ట్ పఫ్!

వేళ్ళ చివర వేడి చురుక్కు మన్నది.

ఇందాకంతా తనని తాను కాల్చు కుంటూ నన్ను దాదాపు మైలు దూరం నడిపించి, ఇప్పుడు నే నుంటూన్న మేడ ముందు గేట్లో నేలని తాకి....

ఓ సారి తల తిప్పి చీకట్లోంచి రోడ్డుకు దిగువగా చూస్తే—ఎడం వేపు వరసగా దీపాలు....తమాషా-చూపుకు చివరి దీపం దగ్గిరా చీకటే; ప్రతి దీపం దగ్గిరా వెలుగున్నా....పైనించి చీకటి ఎంతో ఎత్తు మీది నించి కురుస్తూ వెలుగుని తినేస్తోంది!!

మడమ పైకెత్తి బరువునంతా వేళ్ళ మీదుంచి గేటులోంచి ఎడంవేపు తిరిగి పదడుగులు వేసి మోకాళ్ళ దగ్గిర ఇవాళే వేసుకున్న స్టార్చ్ పాంటుని మడతలు పడేలా చేసి పైకొచ్చేను.

అక్కడంతా చీకటే!

నా గదికి నెలకి యాభై చొప్పున మూడొందలు ఇచ్చిన అనుభవం మీద ఆ చీకట్లోనే తలుపు వరకూ వెళ్ళేను. జేబులోంచి తాళంచెవి తీసి తలుపు తెరిచేను. తెరిచిన తలుపులోంచి అంత సేపూ గదిలో బందీ అయిన చీకటి ఛర్రున కళ్ళలోకి కత్తుల్ని దించింది!

కళ్ళొత్తుకుని దీపం వెలిగించేను.

అంతసేపూ ఆ చీకట్లో కరిగిపోయి స్వరూపం పోగొట్టుకున్న గదికి ప్రాణం వొచ్చింది.

కాళ్ళకున్న బూట్లు వొదిలి పరుపూ చాపా చీకట్లోకి పరిచేను,

ఒంటినున్న బట్టల్నొదిలి గోడమేకులకి ఉరేస్తే చచ్చిపోయి ఆకారం లేని శవాల్లా వున్నాయి.

మొలకి ఓ లుంగీ మటుకు చుట్టుకుని గదిలో వెలుగునార్పి చీకటి చేసి పరుపులోకి చేరెను.

అప్పుడు చీకటిలోంచి చూపులకి కొద్ది కొద్దిగా తారకలూ....ఇందాకటి శకుంతలా కనిపించేరు!

*　　*　　*

"మీకు బొత్తిగా పేకాట రాదనుకున్నా! ఐమూ పదీ ఆడే మగాళ్ళని తెలీదు." అన్నది శకుంతల లిప్‌స్టిక్ పూసుకున్న పెదాలకి చిర్నవ్వుని అంటించుకుని.

"ఔను! వాడు అట్లాగే కనబడతాడు. నువ్వనుకున్నంత అమాయకుడేం కాదు.

ఇంకా ముందు ముందు చూ . ి తే మీకు పదులే ఇస్తున్నా! వాడయితే ంద తగలేసి ఇంకోతిని గదికితెచ్చుకుంటా ు.'' అన్నాడు చలపతి ఆతిన్ పడేసి.

అది అందుకుని వాడికేమీ జ ివ్వ కుండావే ముక్కని తిరగేసేను.

"చూశావా....చూశావా? అప్పుడే మళ్ళీ ఆట కొచ్చేరు. దీంతో ఉన్న పది కొ ుడు. వెధవ."

ముక్కల్తో పాటు నోటుని న వేపు విసిరి పైకి లేచేడు.

"పోన్లెండి మీ ఫ్రెండే గదా! ర్డ్స్ ఆఫ్ సేమ్ ఫెదర్స్....'' అంటూ లపతి మీద కొరిగింది శకుంతల.

వాడు విసిరిన పదిని జేబులోకి ి తూ తలెత్తి చూస్తే శకుంతల పమిట జారి జాకెటులోంచి వేలాడుతూ యవ్వ ం....

గులాబీ రంగుతో గాలి ి యిన బంతుల్లా;

"మరి నే వస్తా. బాగా ి టిపడి పోయింది'' అంటూ లేచి గ ించి బయటి కొచ్చేను.

శకుంతల కోసం బ్రతుకుతూ చ్చిన ప్రమాదం ఆ మధ్య చచ్చిపో మేడని విన్నాను. అందుకు కారణం అది లపతి గాడి డబ్బును చూసి లేచి వొచ్చేసి దనీ!

ఏదేమయినా రోజు రోజుకీ ి దానికి చదువుల్తోపాటు రేట్లూ ఎక్కువ తున్నా యనిపించింది.

శకుంతలని చూస్తే కళ్ళ నిండా వెలుగే!

ఆవెలుగుతో కళ్ళునిండుకుపోం చూపు లకి చీకటి తప్ప ఇంకేమీ అని ంచదు.

రేపు ఎప్పుడయినా చలపతి కంటే ముందే శకుంతలని ఒక్కసారికై ి కొనుక్కుని ఈ నా చీకటి బ్రతికే ఇరుకు గదిలో వాయిగు గోడలకూ మే మిద్దరమే నిండి పోయి దొర్లి దొర్లి....

అందుక్కనీపం, ఆ ఒక్క గంట కోసం పందయినా....

అవును, పందిచ్చి రేపే తీసు కొచ్చేస్తాను?

* * *

"బాబూ."

చీకటిలోంచి వొచ్చిన దాన్ని చూడ గానే ఉలిక్కి పడ్డాను, కళ్లెదర చీకటిలో కలిసి పోయి అది!

"నువ్వా! రారా!!'' అన్నాను నా ఉని కిని చెబుతూ.

అది వచ్చి నా పక్కనే కూచుంది తను కట్టుకున్న మొద్దు చీరని గరగర లాడిస్తూ—



"ఇందాకోసారి వొచ్చా! మీరిప్పుడేవొచ్చినట్టుంది!''

"అవునవును. ఇప్పుడే వెలుగులోంచి చీకట్లోకొచ్చేను.''

"అదేంటండీ చీకటంటారు. చీకటంటే అపశకునంగదండీ!''

నవ్వొచ్చింది.

నవ్వునాపుకుని "చీకటంటే అపశకునం ఎట్లా అవుతుంది? నువ్వు నా దగ్గరికొచ్చేది ఈ చీకట్లోనే కదా! నువ్వొస్తే నాకంతా వెలుగే. అవునా? కాదా?''

మళ్ళీ మాట్లాడలేదది.

కాళ్ళని బార్లా చాపి .. రొమ్ములమీంచి పమిటతీసిన చప్పుడూ....

"తెచ్చిన సబ్బంతా ఈ ఒక్కరోజునే సరిపోయినట్టుందే...'' అంటూ దాన్దగ్గరకు జరిగేను.

చేతులకి గాలిపోని బంతులూ....

ఆకారం పోని బొమ్మలా తనూ....

"ఐపోతే పోనీండి. మళ్లీ మీరే తెచ్చి స్తారు....'' అంది తల్లోని మల్లెపూదండని నాకిస్తూ!

"ఏవండీ."

"........'' నేనేమీ మాట్లాడేదు.

"బాబూ!''

"ఊఁ''

"ఇవాళ మా బాబుదగ్గర్నుంచి మా తమ్ముడు వొచ్చేరు - డబ్బుకోసం!''

"అయితే?''

"మీరీ సారికి దయతో ఓ ముప్ప య్యన్నా....'' గొంతు నొక్కేసుకుంటూ అన్నది.

"చూద్దాం....ఇవాళ నా దగ్గిరేం లెదు. రేపు కాకపోతే ఎల్లుండికయినా ఇస్తా!''

"మీ దయ ... మరినే పోతా....''

"సరే....పో....ఎల్లుండి కనబడు—

రేపు రాకు!''

అది లేచి చీర సర్దు కుంటూ చీకట్లోకి కలిసి పోయింది.

లేచి గదిలోకి వెళ్ళి లైట్వేశాను.

గదిలోకి పూలవానలా వెలుగొచ్చింది.

కూజాలోంచి గ్లాసుడు నీళ్ళతో గొంతు తడుపుకొని బాత్రూం కెళ్ళి వొస్తూ వొస్తూ—

తలెత్తితే.

గోడకి

వేలాడుతున్న జేబులో

రేపు పందకి ఇరవై తక్కువయిన డబ్బు

గుర్తుకొచ్చింది!

ఆ గదిలో వెలుగు ఎక్కువయి చూపు పోయి మసక మసకగా

వేలాడుతున్న జేబులోంచి

గులాబీ రంగులో....

గాలిపోయిన బంతులూ....

లిప్స్టిక్ పూసుకున్న పెదాలమీద అంటిన చిర్నవ్వూ—

కనిపించినయి! *

